31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

మంగళవారం, మే 12 2026 పేజీలు 8

### గ్రామగ్రామాన పండగలా

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

### జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్



**చురకలు విలేకరి, రాయికల్, మే 11:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి గ్రామ గ్రామాన పండగల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపడుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం రాయికల్ మండలం ధర్మాజీపేట గాంధీ తండా కు చెందిన గుగ్లవత్ చాందిని రెడ్డి,ఉప్పు మడుగు గ్రామానికి చెందిన పల్లికొండ నర్సమ్మ శంకర్ ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి చీర కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు అయ్యాయి. అదనంగా మరొక 2వేల ఇండ్ల మంజూరుకు కృషి చేస్తున్నా అన్నారు. నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామాన 20 ఇండ్లకు తక్కువ –మిగతా 2లో

## కొండగట్టు గిరి ప్రదక్షిణకు సౌకర్యాలు కల్పిస్తాం

- పెద్ద హనుమాన్ జయంతికి అన్ని ఏర్పాట్లు
- కొండగట్టు అంజన్న ఆలయంలో మంత్రి అడ్లూరి ప్రత్యేక పూజలు
- స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి లక్ష్మణ్‌కుమార్
- పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ పూజారులు





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 11:** కొండగట్టు ఆంజనేయస్వామి గిరి ప్రదక్షిణకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. జగి త్యాల జిల్లా మల్యాల మండలంలోని కొం డగట్టు అంజన్న స్వామి ఆలయంలో రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అంజన్న ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు మంత్రికి పుర్ణకుభం తో స్వాగతం పలికారు. హనుమాన్ జయంతి సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ కొండగట్టు అంజన్న గిరి ప్రదక్షిణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నిధుల విడుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గిరి ప్రదక్షిణ భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు. పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవాదాయ శాఖ, పోలీసు శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. భక్తులు సమన్వయం చేసుకొని ప్రశాం తంగా స్వామి వారి దర్శనం చేసుకోవాలి మంత్రి అడ్లూరి సూచించారు. కొండ గట్టు అంజన్న ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై, తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్షించినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు. జిల్లా అధికారులు స్థానికంగా ఉండి భక్తులకు ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. –మిగతా 2లో

### బాధితుల సమస్యలకు

## తక్షణ పరిష్కారానికి చర్యలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 11:** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

### రేవంత్ రెడ్డి.. బండి సంజయ్‌ల బంధం

## ఫెవికాల్ బంధం..

- బండి సంజయ్ కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేయాలి
- బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి
- బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 11:** రేవంత్ రెడ్డి.. బండి సంజయ్లాది బంధం ఫెవికల్ బంధమని, బండి సంజయ్ కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేయాలని, బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జడ్పీ మాజీ చైర్పర్సన్ దావా వసంత సురేష్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆయిల్నేని వెంకటేశ్వర రావుతో కలిసి బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమది సంప్రదాయ పార్టీ, ధర్మం కోసం కట్టుబడిన పార్టీ అని బండి సంజయ్ చెప్పుకుంటారని, మోడీ బేటి బచావో అని నినాదం చేస్తు ఆడబిడ్డకు అన్యాయం చేసిన బండి సంజయ్ ను పక్కన కూర్చో పెట్టుని మాట్లాడటం ఆశ్చర్యకరమన్నార. తాను బీజేపీ క్రమశిక్షణ గల కార్యకర్త అని బండి సంజయ్ చెబుతుంటారని, సాధారణ నేరానికి అదనంగా పోక్స్ కేసు వర్తిస్తుందని, నేరానికి అనుగుణంగా చట్టాన్ని వినియోగిస్తారా లేదా అని ప్రశ్నించారు. బండి భగీరథ చేసిన నేరానికి 20 ఏళ్ల శిక్ష పడుతుందని, మైనర్ బాలిక సంఘటన పై కనీసం రేవంత్ రెడ్డి హోమ్ శాఖ మంత్రిగా పర్యవె క్షించడం లేదన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి రాష్ట్రాల్లో శాంతి భద్రతలను పర్యవేక్షించే బండి సంజయ్ కుటుంబ సభ్యుడే నేరం చేశారని, నేరాన్ని – –మిగతా 2లో

### విద్యార్థుల్లో నైపుణ్యం వెలికితీసేందుకే

## సమ్మర్ క్యాంపుల నిర్వహణ

- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలు
- సిరిసిల్ల పట్టణం గీతానగర్ పీఎంశ్రీ పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ప్రారంభం
- విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే : 11 :** నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులకు ఒత్తిడి కలగకుండా, వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సమ్మర్ క్యాంపులను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నేటి నుండి ఈ నెల 17వ తేదీ వరకు నిర్వహించనున్న విద్యా వారోత్సవాల సందర్భంగా సిరిసిల్ల పట్టణం గీతానగర్ లోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సమ్మర్ క్యాంపు ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యా వ్యవస్థలో చేపట్టిన సంస్కరణలు క్షేత్ర స్థాయిలో వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా వారోత్సవాలు నిర్వహించడానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈరోజు జిల్లాలోని 9 పీఎంశ్రీ పాఠశాలతో పాటు, కేజీబీవీ రుద్రంగి లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజువారీగా ఈరోజు నుండి 17 వ –మిగతా 2లో

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజాగౌడ్**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, మే 11 :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజాగౌడ్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజాగౌడ్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 68 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీ గోడ ప్రారంభం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, మే 11 :** మండలంలోని రంగారావుపేట్ గ్రామాల్లో మండల పరిషత్ పాఠశాల 26 మీటర్ల పాక్షిక ప్రహరీ గోడ మరియు గేట్ ను నిర్మించిగా సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన- విద్య వారోత్సవాలలో భాగంగా గ్రామ సర్పంచ్ గుర్రం బాలరాజ్ ప్రారంభించారు. ఈ మేరకు ఎమ్మెల్యే సంజయ్ చొరవతో రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి ఎంపీ నిధులతో మంజూరైన పాఠశాల ప్రహరీ గోడ మరియు గేట్ లను ప్రారంభించిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కేశవేణి పెద్ద రాజన్న,మాజీ సర్పంచ్ చంద్రయ్య,విడిసి,వార్డ్ సభ్యులు,ఫీల్డ్ అసిస్టెంట్ సంజీవ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**చురకలు విలేకరి, మల్లాపూర్, మే 11 :** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంఈవో కేతిరి దామోదర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మొగిలిపేట గ్రామంలో విద్యా వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా నిర్మించిన మూత్రశాలలను సర్పంచ్ గోల్కొండ కళావతి, రమేష్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణరావుతో కలిసి ప్రారంభించారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజేందర్, ఇన్చార్జీ ప్రధానోపాధ్యాయులు రాధ, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, ఏఈలు రాగసుధ, స్వర్ణ, దేవరెడ్డి, అశోక్, జలపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల గణన ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**



**చురకలు ప్రతిని, మంచిర్యాల, మే 11 :** జనగణన 2027లో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమాన్ని సమర్థ వంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొనసాగుతున్న ఇండ్ల గణన ప్రక్రియను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరును పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల గణన ప్రక్రియను అధికారులు నిబంధనలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్యుమరే టర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాల ని తెలిపారు. జనగణన గృహ జాబితా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుం డా జాగ్రత్త వహించాలని,ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాల ను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియను వేగవంతం గా,పారదర్శకంగా నిర్వహిం చేందుకు అధికారులు పర్యవేక్షించా లని, గృహ జాబితా కార్యక్రమం భవిష్యత్తు ప్రణాళికలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి టి సి పి ఓ సంపత్, జన గణన అధికారులు హరిప్రసాద్, కృష్ణ, ఎన్యుమరేటర్లు, సంబంధిత అధికా రులు పాల్గొన్నారు.

### విద్యార్థుల్లో నైపుణ్యం వెలికితీసేందుకే

# సమ్మర్ క్యాంపుల నిర్వహణ

**మొదటి పేజీ తరువాయి...** తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ఈరోజు మౌలిక వసతుల పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, సమ్మర్ క్యాంపుల ప్రారంభం, రెండవ రోజు పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులకు రెమిడియల్ తరగతుల ప్రారంభం, ఇంటర్మీడియట్ విద్యార్థుల రెమిడియల్ తరగతుల ముగింపు, మూడవ రోజు పాఠశాల విద్యా కార్యక్రమాలపై సర్పంచ్‌లతో నియోజకవర్గ స్థాయిలో వర్క్‌షాప్ నిర్వహణ, నాలుగవ రోజు ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహణ, ఐదవ రోజు పుస్తక పఠనం ప్రాముఖ్యతపై జిల్లా, మండల గ్రంథాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు, ఆరవ రోజు ఆర్ట్, క్రాఫ్ట్ ఉ కల్చరల్ డే నిర్వహణ, ఏడవ రోజు విద్యా విజయోత్సవ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపులో భాగంగా నాట్యం, సంగీతం, చేతి రాత, చిత్రలేఖనం, కర్రసాము ఆటలు నేర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతీ రోజు విద్యార్థులకు ఉదయం 8 నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఏ పాఠశాల విద్యార్థులైనా ఇందులో పాల్గొనేందుకు అవకాశం ఉంటుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యా వారోత్సవాల ముగింపు రోజు విద్యా విజయోత్సవ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించి అత్యుత్తమైన మార్కులను పొందిన విద్యార్థులకు సన్మానం చేసి, నగదు బహుమతి ప్రోత్సాహకంగా ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. సిరిసిల్ల గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు, సదుపాయాలు ఉన్నాయని, ఈ పాఠశాలలో ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్షలు నిర్వహించే స్థాయిలో డిమాండ్ ఉందని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందిస్తున్నామని తెలిపేందుకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. నూతన ఆవిష్కరణలతో ముందుకు రావడానికి చురుకుగా ఉన్న విద్యార్థులను ఇస్రో కు పంపిస్తామని, ఇప్పటికే చెప్పడం జరిగిందని గుర్తుచేశారు. జీవితంలో విద్యార్థులు చదువుతో పాటు అన్నీ విషయాలపై అవగాహన పెంపొందించుకోవాలని, అందుకే ఈ సమ్మర్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు పుస్తక పఠనంతో పాటు నైపుణ్యాలను వెలికితీసేలా ఏదైనా ఒక హాబీ ఉండాలని, లక్ష్యాన్ని ఏర్పరచుకుని దానికి అనుగుణంగా కష్టపడి, జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో 589 మార్కులు సాధించి, అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని అంకాలపు సిరికి సన్మానం చేసి అభినందించారు. అనంతరం సమ్మర్ క్యాంపు విద్యార్థులకు కిట్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్, మండల విద్యాధికారి రఘుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, తదితరులు పాల్గొన్నారు.

### రేవంత్ రెడ్డి.. బండి సంజయ్‌ల బంధం

# ఫెవికాల్ బంధం

**మొదటి పేజీ తరువాయి...**కప్పిపుచే ప్రయత్నం చేసిన బండి సంజయ్ శిక్షార్హులన్నారు. బండి సంజయ్కు కేంద్రమంత్రిగా నైతికంగా కొనసాగే హక్కు లేదని, క్రమశిక్షణ గల కార్యకర్త గా ఎదిగిన నాయకుడిగా మీ కుటుంబా న్ని క్రమశిక్షణ నేర్పించలేనప్పుడు దేశా నికి ఏం క్రమశిక్ష నేర్పిస్తారని నిలదీ శారు. ఏ మాత్రం నైతిక విలువలు ఉన్న మంత్రి పదవికి రాజీనామా చేయాలని, వాస్తవాలు మాట్లాడితే కరీంనగర్ లో ఎమ్మెల్యే నివాసం పై దాడి చేయిస్తారని, ఇదేనా మీ క్రమశిక్షణ.. అని బండి సంజయ్ ను నిలదీశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి.. బండి సంజయ్ బంధం ఫెవికల్ బంధమని, మైనర్ బాలిక పై హానీ ట్రాప్ నేరం ఎలా ఆపాదిస్తారని, మోడీ ఇంటెలిజెన్స్ ఏం చేస్తుందని, సంఘటన వివరాలు వెలికి తీయాల్సిన బాధ్యత లేదా అని రాష్ట్రంలో ఏ ఆడబి డ్డకు అన్యాయం జరిగిన న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ అండగా నిలు స్తుందన్నారు. ప్రజా జీవితంలో ఉండే నాయకుల జీవితాలు ఆదర్శంగా, పారదర్శకంగా ఉండాలని, మోడీ అండ ఉందని, రేవంత్ రెడ్డి కళ్ళకు గంతలు కట్టుకున్నారని, ఉద్యమాలకు పేరుబడిన కరీంనగర్ నేరాలకు ప్రతీకగా = చర్చకు రావడం దురదృష్టకరమన్నారు. సంజ య్‌కు నైతిక విలువలు ఉంటే తక్షణమే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భగీరథ్ పై ఉద్దేశ పూర్వకంగా నేరానికి అనుగుణమైన సెక్షన్లు పెట్టకుండా తప్పించిన స్టేషన్ హౌస్ ఆఫీసర్ ను సస్పెండ్ చేయాలని, ఆడబిడ్డ పై అఘాయిత్యం జరిగితే పిసిసి కనీసం ఖండించలేదని, రేవంత్ రెడ్డి లాలూచీ పడకపోతే తన వ్యవహారం తెర పైకి వస్తే ఉద్యోగం పోతుందని లాలూచిపడుతారని, పిసిసి ఏం చేస్తుందని, ఏఐసిసి దృష్టి సారించాలని హితవు పలికారు.

## గ్రామగ్రామాన పండగలా...

**మొదటి పేజీ తరువాయి...** కాకుం డా నిర్మాణాలు జరుగుతున్నాయని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, సర్పంచ్ ప్రసాద్,మల్లేష్, గంగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్రావు, ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,మాజీ ఎంపీపీ సంధ్యారాణి, సీనియర్ నాయకులు సామల్ల వేణు, రమేష్,హరీష్, చంద్రశేఖర్, సురేందర్ నాయక్, వెంకటేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌లో గిరాకీ ఉన్న పంటలు పండించాలి

**-వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. బి. సౌజన్య**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (11) :** మార్కెట్‌లో గిరాకీ ఉన్న పంటలు పండించాలని వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. బి. సౌజన్య అన్నారు.తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామం రైతు వేదిక లో నిర్వహించారు. వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. బి. సౌజన్య మాట్లాడుతూ రైతులు పంటమార్పిడిని కొనసాగిం చాలని, మార్కెట్ లో గిరాకీ ఉన్న వరి రకాలు పండించాలని,సేంద్రియ వ్యవసాయాన్ని కొద్ది భాగంలో అయినా సాగుచేయాలని , యూరియా వాడకాన్ని తగ్గించడం, రసాయన ఎరువులు తగ్గించడం, అలాగే నీటి యాజమాన్యం పై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయధికారి అకు రాజ్ కుమార్ యూరియా బుకింగ్ అప్ పైన, నానో యూరియా వాడకం గురించి,ఆయిల్ పామ్ సాగు, మార్కెటింగ్ అలాగే సబ్సిడీలపైన అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పంటల మార్కెటింగ్ లో ఎదురయ్యే సమస్యలు వివరించారు. రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ తరి రామనుజం,యామాపుర్ సహకార సంఘ చైర్మన్ అంకతి రాజన్న,ఏఈవోలు కె.రవళిక,జె.సాగర్,బి.వినోద్, ఏఎంసీ డైరెక్టర్ గుమ్మల రమేష్ ,రైతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాలతో విద్యా వికాసం

**-ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాల ప్రారంభం.**




**చురకలు విలేకరి జగిత్యాల మే (11) :** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) జగిత్యాలలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 11 నుండి 17 వరకు నిర్వహించనున్న విద్యా వారోత్సవాలు కార్యక్రమాలను కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ కె. రామకృష్ణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యా వారోత్సవాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక, కళాశాల ప్రవేశాల కోసం సమాచార బ్రోచర్లు, ఫ్లెక్సీలను అధ్యాపక బృందం ఆవిష్కరించింది.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్లు పెంపొందించడం, విద్యార్థుల్లో ఉన్నత విద్యపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల బలోపేతం, సమాజంలో విద్యాచైతన్యం పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రధానాచార్యులు తెలిపారు.వారం రోజుల కార్యాచరణలో భాగంగా రేపు పీజీ ప్రవేశ కోచింగ్ ప్రారంభోత్సవం,యోగా-ధ్యాన శిబిరాలు ,విద్యార్థుల నమోదు పెంపు కార్యక్రమాలు,మెగా పేరెంట్-టీచర్ సమావేశాలు, రక్తదాన శిబిరాలు, గ్రంథాలయ దినోత్సవం,పుస్తక ప్రదర్శనలు, పూర్వ విద్యార్థుల సమావేశాలు,కళాశాల మౌలిక సదుపాయాల సందర్శన, కృత్రిమ మేధస్సుపై సదస్సులు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులు - క్రీడాకారుల సన్మానాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మే 13న నియోజకవర్గ స్థాయిలో విద్యార్థుల నమోదు,విద్యలోకి యువతను తీసుకురావడంపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు.మే 16న జిల్లా స్థాయిలో జేఎన్టీయూ,పీయూ,ఎస్‌యూ, కేయూ విశ్వవిద్యాలయాల్లో ఏఐ కాన్‌క్లేవ్స్ నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్‌గా జి.చంద్రయ్య వ్యవహరించగా కార్యక్రమాల అమలులో ప్రొఫెసర్ టి.ప్రమోద్ కుమార్, ప్రొఫెసర్ వాసాల వరప్రసాద్, ఎన్. వాసవి, జి. శ్రీలత,డి. సుజాత, ఎన్. సంగీత రాణి,మల్లికార్జున్,జి.నీరజ, వి. జమున,కె.రామచంద్రం,శ్రీ సత్యం, సునీత, జ్యోత్స్న తదితర అధ్యాపకులు వివిధ బాధ్యతలు నిర్వహించనున్నారు.

# కోరుట్ల గడి స్థలాల రక్షణకు అన్ని పార్టీల కౌన్సిలర్లు ఏకం

**-అక్రమ విఎల్టీల రద్దుకు కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల సంతకాలు**

**-మున్సిపల్ కౌన్సిల్ తీర్మానంతో రద్దు ఖాయమని ప్రజాసంఘాల అభిప్రాయం**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, మే,11 :** కోరుట్ల పట్టణంలోని పురాతన గడి బురుజులు కోనేరు మరియు ప్రజా స్థలాల పరిరక్షణ కోసం కొనసాగుతున్న ఉద్యమం కీలక దశకు చేరుకుంది. చాణక్య జైనుల కాలానికి చెందిన చారిత్రక సంపదను కాపాడాలని అఖిల పక్ష ప్రజాసంఘాలు గత కొన్ని సంవత్సరాలుగా దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో గడి స్థలాల్లో అక్రమంగా మంజూరైన విఎల్టీల రద్దుకు అన్ని పార్టీల కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ముందుకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఇప్పటికే బీజేపీ బీఆర్ఎస్ కౌన్సిలర్లు పూర్తి మద్దతు తెలుపుతూ సంతకాలు చేయగా సోమవారం అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మున్సిపల్ ఛైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్,వైస్ చైర్మన్ షాహేద్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్ జయలక్ష్మి,మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ అన్నం లావణ్య అనీల్ కూడా తమ సంతకాలు చేశారు.మిగతా కౌన్సిలర్లు కూడా సంతకాలు చేస్తున్నట్లు ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. గడి స్థలాల్లో సుమారు 5800 గజాల భూమిపై నకిలీ దస్తావేజులతో విఎల్టీలు మంజూరు చేశారంటూ ప్రజాసంఘాలు ఇప్పటికే నిరసన దీక్షలు రాస్తారోకోలు నిర్వహించాయి. ఈ వ్యవహారంలో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనల నేపథ్యంలో ఈ వ్యవహారానికి సంబంధించిన కమిషనర్ రవీందర్‌ను ప్రభుత్వం బదిలీ చేసిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా ప్రజాసంఘాల జేఏసీ అధ్యక్షుడు డాక్టర్ పేట భాస్కర్, అఖిలపక్ష కన్వీనర్ ఎం.డి ముజాహిద్ మాట్లాడుతూ గడి స్థలాలు కోరుట్ల ప్రజల సామూహిక ఆస్తి అని, వాటిని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.అక్రమ విఎల్టీలను వెంటనే రద్దు చేసి ప్రజా ప్రయోజనాల కోసం అక్కడ కూరగాయల మార్కెట్,ఆహ్లాదకరమైన పార్కు, మైసమ్మ దేవాలయం అభివృద్ధి చేయాలని కోరారు.అలాగే దసరా మహిషాసుర మర్దన, బతుకమ్మ,గణేష్ మొహరం వంటి సంప్రదాయ ఉత్సవాలు యథావిధిగా అక్కడే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243W ప్రకారం ప్రజా ఆస్తుల పరిరక్షణ బాధ్యత మున్సిపాలిటీలపై ఉందని తెలంగాణ మున్సిపాలిటీస్ యాక్ట్-2019 ప్రకారం చట్ట విరుద్ధంగా లేదా నకిలీ దస్తావేజులతో మంజూరైన అనుమతులను రద్దు చేసే అధికారం మున్సిపల్ సంస్థలకు ఉందని నాయకులు వివరించారు.పూర్తి మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం చేస్తే అక్రమ విఎల్టీల రద్దుకు బలమైన చట్టపరమైన ఆధారం ఏర్పడుతుంది. గడి బురుజు భూములు ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదు అవి ప్రజలఆస్తి అని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ బాబు,భూమేశ్వర్, శంకర్,షాహేద్ మహ్మద్ షేక్,సత్యం తదితర అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా అమ్మా చారిటబుల్ ట్రస్ట్



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (11) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ గ్రామంలో మనువోతుల లచ్చన్న నిరుపేద కుటుంబానికి చెందిన గుడిసె ఆదివారం షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో గుడిసెలో ఉన్న సామగ్రి మొత్తం దగ్ధమై కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడింది. ఈ ఘటనను సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పుల్ల శ్రీనివాస్ గౌడ్ సోమవారం బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు, పిల్లలకు బట్టలు అందజేశారు. ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు రావాలని, ఇందుకు అమ్మా చారిటబుల్ ట్రస్ట్‌ను సంప్రదించాలని పుల్ల శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనక నాగేష్, మాజీ సర్పంచ్ తలారి ఆనంద్, కాస ప్రశాంత్, విగ్నేష్, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య వారోత్సవ సంబరాలు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (11) :** తెలంగాణ రాష్ట్ర విద్యశాఖ అదేశాల మేరకు విద్య వారోత్సవ సంబరాలలో భాగంగా సోమవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కోజన్ కొత్తూరు గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల నిర్మించినటువంటి టాయిలెట్స్‌ను గ్రామ సర్పంచ్ చల్ల రక్షిత ప్రారంభించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుదన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు చల్ల పురుషోత్తం ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభరాణి,ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,ప్రసాద్,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో బిఆర్ఎస్ శ్రేణుల నిరసన



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 11 :** కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథపై పోక్సోకేసు నమోదై రోజులు గడుస్తున్నా అతనిని వెంటనే అదుపులోకి తీసుకోవాలని కోరుతూ సోమవారం బిఆర్ఎస్ యూత్, బిఆర్ఎస్ విద్యార్ధి విభాగం ఆధ్వర్యంలో నాయకులు తహసీల్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బండి భగీర థను వెంటనే అరెస్టు చేయాలని, బండి సంజయ్ను కేంద్రమంత్రి పదవిని బర్ఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పోక్సో కేసులో 24 గంటల్లో నిందితున్ని అరెస్టు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు బండి భగీరథను అరెస్టు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. బండి భగీరథను వెంటనే అరెస్టు చేసి బాధిత మైనర్ బాలికకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేవేందర్ నాయక్, నాయకులు సామల్ల రాజశేఖర్, హరీష్, దుర్గయ్య, శీలం ప్రవీణ్, వెంకటేశ్వర రావు, ఐల్నేని ఆనంద్ రావు, గంగాధర్, అల్లాల ఆనంద్ రావు, శ్రీరాముల గంగాధర్, నరేష్ గౌడ్, నేహాల్, నక్క జీవన్, కిషోర్, నీలి ప్రతాప్, కచ్చు హరీష్, గుండా మధు, కమల్, వసీం, సావన్, రమేష్, సందీప్, సన్నిత్ రావు, హరీష్ కల్లూరి, బాలె చందు, గంగారెడ్డి, కస్తూరి గంగాధర్, బొంగని పవన్, అజయ్, వంశీ, శశి, సాయి పాల్గొన్నారు.

## బానుశ్రీకి సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (11) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామ మాజీ ఎంపిటిసి పెంట లక్ష్మీ – లింబద్రి దంపతుల ప్రథమ పుత్రిక పెంట బానుశ్రీ వైద్య విద్యలో రాణించి ఎంబీబీఎస్ పట్టా అందుకున్నారు.అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రముఖ విద్యాసంస్థ రాజీవ్ గాంది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)లో ఆమె తన వైద్య విద్యను విజయవంతంగా పూర్తిచేశారు.ఈ సందర్భంగా వేములకుర్తి గ్రామంలో డాక్టర్ పెంట బానుశ్రీనీ తన నివాసంలో సర్పంచ్ తరి రామనుజం, యామపుర్ సహకారసంఘు చైర్మన్ అంకతి రాజన్న లు శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు నాంపల్లి వెంకటాద్రి, బుర్రి ముత్యం,పెంట లింబద్రి, పంచాయతీ కార్యదర్శి గుడురు శ్రీకాంత్,పుప్పాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి మండల టాపర్‌కు సన్మాణం

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (11) :** హైదరాబాదులోని రవీంద్ర



భారతిలో పదవ తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బీసీటీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఎంపీఆర్ కృష్ణయ్య , ఎంపీ మల్లు రవి చేతుల మీదుగా జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదురు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గిన్నె ప్రణీత ను సోమవారం శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినినీ మండల విద్యాధికారి బండారి మధు, గ్రామ సర్పంచ్ బండి రాజేష్, ఉప సర్పంచ్ ఓంకారి లక్ష్మణ్ ,గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**చురకలు విలేకరి, మల్లాపూర్, మే 11 :** రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని ఆదివారం మల్లాపూర్ మండలంలోని మోగిలిపేట రైతు వేదికలో నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన స్థానం పొలాస శాస్త్రవేత్తలు డా. రాకేష్ సమావేశంలో పాల్గొని రైతులకు వివిధ పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యూరియా వాడకం, విరివిగా రసాయనాలు వాడడం వల్ల కలిగే నష్టాలను తెలియజేసారు. పంట మార్పిడి వల్ల నీటి యాజమాన్యం, సేంద్రియ సాగు పద్దతులను అవిలంబించాలని కోరారు. అలాగే జిల్లాలో అత్యధికంగా డిమాండ్ ఉన్న వరి పంటను సాగు చేస్తున క్రమంలో పంటకు ముందు వ్యవసాయ క్షేత్రంలో పచ్చిరొట్ట లాంటి ఎరువులను వేయాలన్నారు. సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు గొండ రాజేందర్, గోల్కొండ కళ, రమేష్, ఉప సర్పంచ్ దండవేని రాజేందర్, ఏఈఓ వినిత, విద్యార్థులు అరుణ్, అనికేత్, రైతులు యేలేటి జలపతి రెడ్డి, వర్ధ సురేష్, రాజారెడ్డి, రమేష్, జీవన్ రెడ్డి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సాయి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

**-బండి సంజయ్ను కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి**

**-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల,మే, 11 :** మైనర్ బాలికకు న్యాయం చేయాలని బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్ ను వెంటనే అరెస్ట్ చేసి పోక్సో చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యం లో సోమవారం కోరుట్ల పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా ఘటనపై ఎలాంటి స్పందన లేకపోవడం అత్యంత దురదృష్ట కరమన్నారు. మైనర్ బాలికకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.రక్షకుడే భక్షకుడు అయ్యాడు అంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.పోక్సో చట్టం ప్రకారం 24 గంటల్లోనే అరెస్ట్ చేయాల్సి ఉండగా ఇప్పటికీ చర్యలు తీసుకోక పోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవు తున్నాయని అన్నారు.సాధారణ వ్యక్తి అయితే వెంటనే అరెస్ట్ చేసే పోలీసులు అధికార పార్టీకి చెందిన వారి విషయం లో ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను వెంటనే మంత్రి పదవి నుండి తొలగించాలని, బాలికకు పూర్తి రక్షణకల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాని, కేంద్ర మంత్రులు గాని ఇప్పటివరకు స్పందించకపోవడం బాధాకరమన్నారు.బీజేపీ,ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ నాయకులు ఈ ఘటనపై స్పందించి ఆ చిన్నారికి న్యాయం జరిగేలా ముందుకు రావాలని కోరారు. మహిళల భద్రతపై పెద్ద పెద్ద మాటలు చెప్పే నాయకులు ఇప్పుడు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. బాలికకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. భారతదేశంలో మైనర్ బాలికపై లైంగిక దాడి అత్యంత తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది అని. పోక్సో చట్టం భారతీయ న్యాయ సంహిత ప్రకారం నేర తీవ్రతను బట్టి కనీసం 20ఏళ్ల కఠినకారాగార శిక్ష నుంచి జీవిత ఖైదు వరకు కొన్ని సందర్భాల్లో మరణశిక్ష కూడా విధించే అవకాశం ఉందని ఈ కేసుల్లో సాధారణంగా బెయిల్ పొందడం కూడా కఠినమని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల పట్టణ గ్రామాల ప్రజలు టిఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్లు మహిళాసంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కనిపించే దేవతలు మన నర్సులు

**-కరోనా సమయంలో ఎంద రెందరికో ప్రాణాలు పోసిన మార్గదర్శకులు**

**-నేడు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,మే 11 :** కుల మత బేధాలు, ధనిక, పేద తేడా లేకుండా దేశవ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో రేయింబవళ్లు రోగులను ప్రమాద బాధితులను కంటికి రెప్పలా కాపాడుతూ వారి బాగోగులు చూస్తున్నది నర్సులనేది జగమెరిగిన వాస్తవం. వైద్యులతో పాటు నర్సులు అందించే సేవలు వెలకట్టలేనివి.కాలిన గాయాలతో దవాఖానాలకు వచ్చే బాధితులు అయిన రోడ్డు ప్రమాద క్షతగాత్రులు అయినా,పురిటి నొప్పులతో వచ్చే మహిళలకయినా,రోగాలతో భాదలు పడుతున్న,మరి ఇంకెవరికైనా తోబుట్టువులుగా, తల్లులుగా మొదట సేవలు అందించేది నర్సింగ్ వృత్తి లో ఉన్న వారే.వాళ్లే కరోనా మహమ్మారి వైరస్ పరిస్థితిలో ఆసుపత్రులకు వచ్చిన కోవిడ్ బాధితులకు తమ ప్రాణాలను లెక్కచేయకుండా వైరస్ ను ఎదురెడ్డి ఎందరికో ప్రాణాలు పోశారు. మరి కొందరు నర్సులు కోవిడ్ రోగులకు సేవలందిస్తూ అదే కోవిడ్ మహమ్మారీ బారిన పడి ప్రాణాలు కోల్పోయారు. కనిపించే దేవతలుగా మన నర్సులు, నర్సింగ్ అధికారులు నిలస్తున్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఆ వీరవనితలకు, అమరులైన ఆ త్యాగ నర్సులకు,ప్రజల ప్రాణాల పరిరక్షకులకు సెల్యూట్ కొడదాం..నర్సుల దినోత్సవం ఇలా మొదలైందని తెలంగాణ బీసీ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఇలా వివరించారు. నర్సు వృత్తికి గౌరవానికి ప్రతీక అయిన ఫ్లోరెన్స్ నైటింగెల్ పుట్టినరోజు 1820 మే 12వ తేదీ 1854లో క్రిమియన్ యుద్ధం సందర్భంగా 38మంది నర్సుల బృందం గాయపడిన సైనికులకు విశిష్ట సేవలు తమ ప్రాణాలు లెక్కచేయక అందించారు అందుకు ఆ బృందం నాయకురాలు నైటింగెల్ మార్గదర్శకు రాలు.నిరంతరం దాడులు జరుగుతున్న వె రవక రాత్రి అంతా సేవలు అందించేందుకు దీపం పట్టుకొని తిరిగేది,దీంతో ఆమెను లేడీ విత్ ద ల్యాంప్ అని పిలిచేవారు ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సెస్ 1965 నుంచి ఈరోజును అంతర్జాతీయ నర్సుల దినోత్సవం గా జరుపుకుంటున్నారు. నైటింగెల్ చేసిన త్యాగపూరితమైన కృషి ఫలితంగా నేడు నర్సు వృత్తి కొన సాగడంమే కాదు వైద్య రంగానికి వన్నెతెచ్చింది తెలంగాణ ప్రభుత్వం. నర్సులుగా పిలవబడుతున్న వారిని నర్సింగ్ ఆఫీసర్లుగా తెలంగాణ ప్రభుత్వం ఇటీవల గుర్తించింది. దీంతో వారికి ప్రజల్లో గౌరవం లభించింది జిల్లా ప్రధాన ఆస్పత్రిలో పనిచేసే ఇటీవల కోరుట్ల బదిలీ అయిన సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ ప్రమితకు రాష్ట్ర స్థాయి వైద్య సేవ పురస్కారం అందుకున్నారు. ఈ జిల్లాలో జగిత్యాల జిల్లా లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో కోరుట్ల నర్సింగ్ సూపరేండెంట్గా లలిత మేరీ, జగిత్యాల కు చెందిన దేవిక భూపాల్ పెల్లి జిల్లా లో నర్సింగ్ సూపరేండెంట్ గా విశిష్ట సేవలు అందిస్తూ ఉత్తమ నర్సింగ్ సూపరెండెంట్స్ గా జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా అవార్డులు పొందారు జిల్లా లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్వరూప రాణి, సంధ్యారాణి,జ్యోతి రాణి నర్సింగ్ ఆఫీసర్లు,,ఏఎన్ఎంలు కస్తూరి పద్మ, అరుణ,శకుంతల,హెల్త్ సుప్ర వైజర్లుగా విజయలక్ష్మి, తార,ఏన్. జయ స్వరూప రాణి లు తదితరులు ఎందరో సైతం ఉత్తమ సేవలు అందిస్తున్నారు

**9278 నర్సింగ్ పోస్టుల నియామకాలు..**

కొత్త నర్సుల అవసరం గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2024 జనవరి 31న ఎల్బీ స్టేడియంలో 6956 మంది నర్సింగ్ ఆఫీసర్ల పోస్టులకు నియామక పత్రాలు అందజేశారు. మళ్ళీ ఈ అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవం 2026 మే 12 సందర్భంగా 2322 నర్సింగ్ ఆఫీసర్లనియామకాల ఉత్తర్వులు అందజేస్తామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రకటిస్తూ,ప్రతి కుటుంబానికి మీరే డాటర్లు డాక్టర్లు అని కొత్తగా నియా మకము కానున్న నర్సింగ్ ఆఫీసర్లకు సూచించారు

**నర్సింగ్ ఆఫీసర్ల వేతనాలు 50 శాతానికి పైగా స్థిరీకరించాలి...**

**హరి అశోక్ కుమార్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టీబీసీ ఉద్యోగుల జేఏసీ...**

నర్సింగ్ ఆఫీసర్ల వేతనాలు కొత్త పిఆర్సిలో ఫిట్మెంట్ 50 శాతం పైగా పెంచుతూ స్థిరీ కరించాలి.సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లకు గెజిట్ హోదా ఇవ్వాలి,రిస్క్ తదితర భత్యాలు పెంచాలి .నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జయమ్మ మరియమ్మ నర్సింగ్ ఆఫీసర్స్ నేత లక్ష్మణ్ రుధావత్ తదితరులు సైతం పిఆర్సి చైర్మన్ ను కోరారు నర్సులు తమ ప్రాణాలకు తెగించి సేవలు చేస్తారు రోగులను ప్రమాద బాధితులను అమ్మలా అక్కలా చెల్లెమ్మల్లా కష్ట కాలంలో రక్షిస్తుంటారు నర్సులు అంటే కొందరు చులకన భావం చూస్తుం టారు.వారు సమాజానికి అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించాలి.

**ప్రాణాలను పణంగా పెట్టి కరోనా లో సేవలందించాం.**

**ఎం.ప్రమిత, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్,వైద్య సేవ అవార్డు గ్రహీత, కోరుట్ల....**

కరోనా వేవ్ లో ప్రాణాలకు తెగించి కోవిడ్ వార్డుల్లో విధులు నిర్వహించాము. బాధితులకు కుటుంబ సభ్యుల దూరంగా ఉన్న పరిస్థితుల్లో సహచర నర్సులు వైరస్ బారిన పడుతున్న భయపడక మేము దగ్గరుండి అన్ని రకాలుగా భరోసా కల్పించగా ఎంతోమంది మళ్లీ ఆరోగ్యంగా ఇంటికి వెళ్లడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది డాక్టర్లు సూచించిన చికిత్సలను పరిపూర్ణంగా అందిస్తూ కంటికి రెప్పలా రోగులకు అంకిత భావంతో సేవలు



# పెద్దపల్లి రూపు రేఖలు మారబోతున్నాయ్

**-ప్రభుత్వవిప్ విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 11 :** పెద్దపల్లి చీకురాయి రోడ్డు నుండి రూ 3 కోట్లతో నిర్మిస్తున్న బిటి రోడ్డు పనులను విప్ సోమవారం పరిశీలించారు తదుపరి పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ ఆవరణలో రూ 10 లక్షలతో ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్, బంధంపల్లి చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసేందుకు రూ 3.14 కోట్లతో చేపట్టనున్న పనులకు విప్ విజయ రమణారావు శంఖుస్థాపన చేసి ప్రారంభించారు.అనంతరం బంధంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ.. .పెద్దపల్లి అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.అభివృద్ధి, సంక్షేమంలో నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రభాగాన నిలిపేందుకు పని చేస్తున్నట్లు వివరించారు. నియోజక వర్గంలో పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు, సుల్తానాబాద్, బంధంపల్లి చెరువులను ట్యాంక్ బండ్ లుగా మార్చి పర్యాటక కేంద్రాలుగా మారుస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటప్రకారం అన్ని హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. గతంతో పోలిస్తే పెద్దపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధిలో శరవేగంగా దూసుకెళ్తోందని అన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఎప్పుడూ ప్రజలు అండగా ఉంటారని విశ్వాసం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, కమీషనర్ వెంకటేష్, కౌన్సిలర్లు,సర్పంచులు, ప్రజాప్రతినిధులు ,అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జన సమీకరణ ప్రాంతాల్లో షీ టీం నిఘా



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 11 :** జన సమీకరణ ప్రాంతాల్లో షీ టీం నిఘా ఉంటుంది అని ఎస్ఐ లావణ్య అన్నారు. సోమవారం రామగుండం సి. పి ఆదేశాల మేరకు, పెద్దపెల్లి షీ టీమ్ వారు, పెద్దపెల్లి లోని లోని జాగృతి మండల మహిళా సమీక్యా కార్యాలయం లో మహిళలకు షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది అందులో భాగంగా షీ టీమ్ ఇంచార్జి ఎస్సై లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు చైల్డ్ సేఫ్టీ గురించి తెలిపారు. మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్సురించి ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్1930కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు, సురేష్, మౌనిక, స్నేహలత పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించిన సర్పంచ్ గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 11 :** ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పీఎం శ్రీ సమ్మర్ క్యాంప్ ను సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి,ఎంఈఓ గాలిపల్లి కృష్ణహరి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులలో సృజనాత్మకత,నాయకత్వ లక్షణాలు కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాంప్‌లో డ్రాయింగ్, పెయింటింగ్, యోగా,క్విజ్‌లు,కథలు వినిపించడం, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి విభిన్న కార్యకలాపాలు నిర్వహించనున్నారు. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహంగా స్పందించారు. ఉపాధ్యాయులు క్యాంప్ ద్వారా విద్యార్థులకు చదువుతో పాటు జీవిత నైపుణ్యాలు కూడా పెంపొందించేలా కృషి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమం కొన్ని వారాల పాటు కొనసాగనుండగా, బొప్పాపూర్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సర్వ శిక్ష అభియాన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# మంచిర్యాల ఆర్టీసీ డిపో ఎదుట డ్రైవర్ల ఆందోళన

**-డిపోలోనే నిలిచిపోయిన బస్సులు**

**-ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు**




**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 11:** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఎదుట సోమవారం ఉదయం నుండి ఆర్టీసీ డ్రైవర్లు బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ లను వ్యతిరేకిస్తూ ఆందోళనకు దిగారు. గత కొద్ది రోజులుగా డిపోలో డ్రైవర్లకు ఆర్టీసీ యాజమాన్యం నిర్వహిస్తున్న బ్రీత్ ఎనలైజర్ టెస్టులు తప్పులు తడకగా వస్తున్నాయని ఆరోపిస్తూ ఈ ఆందోళనకు దిగారు. డిపో అధికారులకు అనేకసార్లు బ్రీత్ ఎనలైజర్ టెస్టుల్లో తప్పులు దొరుకుతున్నాయని విన్నవించినప్పటికీ పట్టించుకోకపోవడంతోనే తాము ఆందోళన చేపట్టాల్సి వస్తుందని తెలిపారు. మద్యం సేవించకుండా మద్యం టెస్టుల్లో మద్యం సేవించినట్లు తప్పుగా చూపెడుతుందని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం డ్యూటీకి వచ్చిన కొంతమంది డ్రైవర్లను బ్రీత్ ఎనలైజర్ తో పరీక్షించారు. వారు మద్యం సేవించుకున్నా సేవించినట్లు రీడింగ్ చూపించింది. దీంతో వారు ఒక్కసారిగా కంగుతిని తాము మద్యం సేవించలేదని, బ్రీత్ అనలైజర్ మిషన్ తప్పుడు రీడింగ్ చూపించిందని డిపో అధికారుల ముందు వాపోయారు. బ్రీత్ ఎనలైజర్ మిషన్లు సక్రమంగా పనిచేయడం లేదని అధికారులకు చెప్పినప్పటికీ వారు పట్టించుకోకుండా పాత మిషన్లతోనే పరీక్షిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిపో అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సోమవారం ఉదయం నుండి డ్రైవర్లు తమ కుటుంబాలతో సహా వచ్చి డిపో ఎదుట ఆందోళన కొనసాగించారు. దీంతో డిపోలో నుండి బస్సులు బయటకి రాలేని పరిస్థితి నెలకొంది. బస్సులు డిపో దాటి రాకపోవడంతో దూరప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు.

## ‘భవిత’ కేంద్రం ప్రారంభోత్సవం



**చురకలు విలేఖరి వీణవంక మే 11 :** వీణవంక మండల కేంద్రంలో సోమవారం ప్రభుత్వం మంజూరు చేసిన ‘భవిత’ కేంద్రానికి ఘనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాట్లాడుతూ,ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఈ కేంద్రం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, వారి విద్యా శారీరక వికాసానికి ఇది ఒక చక్కని వేదిక అని పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాన్ని అందరూ మండలంలోని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ దాసారపు సరోజన,మండల విద్యాధికారి శోభారాణి,తహశీల్దార్ రాజమల్లు,ఎంపీడీవో శ్రీధర్, హెచ్ఎం పులి అశోక్ రెడ్డి, నాగిరెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జనాభా గణన ఫీల్డ్ వర్క్ ప్రారంభించిన అధికారులు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 11 :** ఎల్లారెడ్డి పేట మండలం నారాయణపురం గ్రామంలో భారత జనాభా గనన 2027 లో భాగంగా మొదటి దశ ఇండ్ల ఘనంగా లెక్కింపులో భాగంగా ఎనీమరేటర్లు సూపర్వైజర్లు ఫీల్డ్ వర్క్ ప్రారంభించడం జరిగింది. దీనిలో భాగంగా ఎనిమినేటర్లు వారికి కేటాయించిన హెచ్.ఎల్.బి ఇండ్ల బ్లాక్ ను సందర్శించి నంబరింగ్ వేయడం ప్రారంభించడం జరిగింది.వారికి కేటాయించిన హెచ్ఎల్బి సరిహద్దులను తనిఖీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అడిషనల్ చార్జ్ ఆఫీసర్ ఎంపిడిఓ గారు సత్తయ్య సెన్సస్ సూపర్వైజర్ తిరుపతిరెడ్డి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌కి రేవంత్ సర్కారు అండ

**-భగీరథ్ ను కేసు నుంచి తప్పించేందుకు కుట్రలు**

**-ఎఫ్ఐఆర్ నమోదు చేసి మూడు రోజులైనా అరెస్టు చేయరా**

**-మంత్రుల కొడుకులకు ఒకన్యాయం ఇతరులకు ఒక న్యాయమా**

**-వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలి**

**-హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 11 :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలుస్తూ ఆయన కొడుకు భగీరథ్ ఫోక్సో కేసును నీరుగార్చే కుట్రలు జరుగుతున్నాయని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మైనర్ బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడిన భగీరథ్ పై బాధితుల ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసి మూడు రోజులు గడుస్తున్నా ఇంకా అరెస్టు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. హోం మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే పోలీసులు అరెస్టు చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన బాలికతో పాటు వారి కుటుంబ సభ్యులపై పోలీసులు బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. పోక్సో కేసు కాకుండా సాధారణ కేసు నమోదు చేసి కేసు మొత్తాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. మంత్రుల కొడుకుల కైతే ఒక న్యాయం... ఇతరులకు మరొక న్యాయం ఉంటుందా అని ప్రశ్నించారు. వెంటనే బండి సంజయ్ కొడుకు భగీరథ్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని, కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ ని వెంటనే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో చట్టాలపై ప్రజలకు ఉన్న గౌరవం పూర్తిగా తగ్గిపోతుందన్నారు. పోలీసులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. భగీరథ్ కేసులో ఇంకా జాప్యం చేస్తే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలకు దిగుతామని సతీష్ కుమార్ హెచ్చరించారు.

# పశువుల అక్రమ రవాణాపై కట్టుదిట్టమైన నిఘా

**-జిల్లా పరిధిలో మూడు చెక్ పోస్టులు ఏర్పాటు**
**-సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 11 :** జిల్లాలో పశువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని జిల్లా ఎస్పీ మహేష్ బి .గితే సోమవారం రోజున ఒక ప్రకటన లో తెలిపారు..ఈసందర్భంగా పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లా వ్యాప్తంగా మూడు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.జిల్లా పరిధిలో మూడు (తంగలపల్లి మండలం జిల్లెళ్ల , గంబిరావుపేట మండలం పెద్దమ్మ చౌరస్తా,రుద్రంగి మండలం మానాల క్రాస్ రోడ్ వద్ద) చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటుగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ అనుమానాస్పద వాహనాలపై నిఘా ఉంచుతున్నామన్నారు.పశువులను అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా నేరమని,ఇది మూగ జీవాలపట్ల క్రూరత్వానికి దారితీస్తుందన్నారు. ప్రభుత్వం మరియు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం పశువుల రవాణాకు సంబంధించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని,నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుదని ఈసందర్భంగా ఎస్పీ గారు తెలిపారు.

**గోరక్షణ పేరుతో చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకోవద్దు...**

గోరక్షణ పేరుతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని దాడులు చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడడం చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరైనా పశువుల అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని,అక్రమంగా పశువులను తరలించే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని ఎస్పీ స్పష్టం చేశారు.

**సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా..**

సోషల్ మీడియా వేదికగా మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు.సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, నిజానిజాలు నిర్ధారించకుండా అసత్య ప్రచారాలు గ్రూప్ లలో ఫార్వర్డ్ చేసిన పోస్ట్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్ లపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేయాలి



**చురకలు విలేఖరి వీణవంక మే 11 :** బిజెపి నేత కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరత్ పై కేసు నమోదు చేసిన పోలీసులు,ఇంకా ఎందుకు అరెస్ట్ చేయకుండా కాలయాపన చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభుత్వం ప్రశ్నించారు. సోమవారం వీణవంకలోనీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్, రాష్ట్ర హోమ్ శాఖను దగ్గర పెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కై కేసును నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. మైనర్ బాలికకు న్యాయం చేయకుండా ,బండి సంజయ్ కుమారుడిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్రంలో పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు.జరిగిన ఘటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.రేవంత్ ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని,లేని యెడల బాధితుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతుందని స్పష్టం చేశారు. అలాగే రైతు రుణమాఫీ తక్షణమే చేపట్టాలని కాల్వల ప్రాజెక్టు నిర్మాణ పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని వారు కోరారు. బిఆర్ఎస్ నాయకులు ముసిపట్ల తిరుపతిరెడ్డి, వాల బాలకిషన్ రావు, సర్పంచులు దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్,మ్యడగోని తిరుపతి గౌడ్,రామిడి సంపత్ రెడ్డి,ఉప సర్పంచ్ ఫస్సియోద్దీన్,కామిడీ శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంత్,గెల్లు కుమార్, బొంగొని రాజయ్య గౌడ్,తిప్పని ప్రశాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# దళిత యువకుడి హత్య కేసు ఛేదన

**-ముగ్గురు నిందితుల అరెస్ట్**
**-గోదావరిఖని-టు టౌన్ పోలీసుల చాకచక్యంతో కేసు వేగంగా పరిష్కారం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 11 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గోదావరిఖని-టు టౌన్ పోలీసులు దళిత యువకుడు జూల వంశీ హత్య కేసును వేగంగా ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని-2 టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావుతో కలిసి నిందితుల అరెస్ట్ వివరాలను వెల్లడించారు.ఈ కేసును గోదావరిఖని ఏసీపీ పర్యవేక్షణలో గోదావరిఖని-2 టౌన్ పోలీస్ స్టేషన్ పోలీసులు సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఈ కేసులో ఫిర్యాదుదారు సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జూల శంకరమ్మ తన కుమారుడు జూల వంశీ (ఎస్సీ-మాదిగ) ఏప్రిల్ 29 తేదీన ఇంటి నుండి వెళ్లి కనిపించకుండా పోయాడని మే ఒకటిన గోదావరిఖని-2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ,పోలీసులు మ్యాన్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు సీడీఆర్ ,మొబైల్ కాల్ వివరాలను పరిశీలించగా ఎ1 అలేఖ్య, ఎ2నీలం నవీన్,ఎ3 బుర్ర భాస్కర్‌లపై అను మానం వ్యక్తమైంది. వారిని అదుపు లోకి తీసుకుని విచారించగా,ముగ్గురు వంశీని హత్య చేసినట్లు ఒప్పుకున్నారని ఏసీపీ తెలిపారు.

**వివరాల్లోకి వెళితే...**

మృతుడు జూల వంశీ మరియు ఏ 1 అలేఖ్య పదో తరగతి సమయంలో ప్రేమించుకున్నారు. అనంతరం అలేఖ్య, ఎ 2 నీలం నవీన్‌ను ప్రేమ వివాహం చేసుకుంది.అయితే 2025 ఫిబ్రవరిలో జరిగిన పదో తరగతి గెట్ టు గెదర్ కార్యక్రమం అనంతరం వంశీ,అలేఖ్య మొబైల్ నంబర్ తీసుకుని ప్రేమ పేరుతో తరచూ ఫోన్ కాల్స్,మెసేజ్‌లు చేస్తూ వేధింపులకు గురి చేశాడు. అంతేకాకుండా వంశీ మూడు సార్లు అలేఖ్య ఫ్లాట్‌కు వెళ్లి గొడవలకు దిగగా, ఏ 2 నీలం నవీన్ మరియు ఎ 3 బుర్ర భాస్కర్ అక్కడికి చేరుకుని అతడిని మందలించి పంపించినట్లు విచారణలో వెల్లడైంది.ఈ విషయాలను అలేఖ్య తన భర్త నవీన్ మరియు భాస్కర్‌కు తెలియ జేయడంతో ముగ్గురు కలిసి వంశీని హత్య చేయాలని కుట్ర పన్నారు.పథకం ప్రకారం అలేఖ్య,భాస్కర్ ఫోన్ చేసి వంశీని హైదరాబాద్‌కు రప్పించారు. ఏప్రిల్ 30 తేదీన వంశీ ముందుగా అలేఖ్య ఫ్లాట్‌కు వెళ్లగా,అక్కడి నుండి ముగ్గురు కలిసి భాస్కర్‌కు చెందిన టాటా జెస్ట్ కారులో అతని ఫ్లాట్‌కు వెళ్లారు.అదే సమయంలోనీలం నవీన్‌పై అనుమానం రాకుండా ఉండేందుకు తాను డ్యూటీకి వెళ్తున్నానని చెప్పినట్లు విచారణలో వెల్లడైంది .తర్వాత భాస్కర్ తన ఫ్లాట్‌లో వంశీకి మద్యం తాగించి గొడవకు దిగాడు. అనంతరం ముందు గానే సిద్ధం చేసుకున్న కత్తితో వంశీ ఛాతి,మెడ భాగాల్లో విచక్షణారహితంగా పొడవడం తో అతడు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.తరువాత భాస్కర్ ఒక్కడే టాటా జెస్ట్ కారు నంబర్ టి ఎస్ - 07-యు హెచ్-6753లో మృతదేహాన్ని మంథని మండలం గాడుదులగండి ప్రాంతానికి తీసుకెళ్లి రోడ్డు పక్కనున్న లోయలో పడవేసినట్లు నిందితులు ఒప్పుకున్నారని ఏసీపీ తెలిపారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలు శాంతిని పెంపొందిస్తాయి

**-బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 11:** ఆధ్యాత్మిక కార్యక్రమాలు శాంతిని పెంపొందిస్తాయని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. సోమవారం బెల్లంపల్లి మండలంలోని కన్నాల ప్రాంతంలో గల పంచముఖి శివాంజనేయ స్వామి విగ్రహ పునరుద్ధరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ విభాగం సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుందని, ఆధ్యాత్మిక మార్గంలో మనశ్శాంతి తో పాటు మంచి ఆలోచనలు ఏర్పడతాయని చెప్పారు. అనంతరం పంచముఖి శివాంజనేయ దేవాలయంలో పూజలు నిర్వహించారు. దాతల సహాయంతో హనుమాన్ జయంతి సందర్భంగా పంచముఖి శివాంజనేయ స్వామి విగ్రహానికి రంగులు వేయించిన కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ అధ్యక్షురాలు దావస్వాతి రమేష్ బాబు, కన్నాల సర్పంచు మల్లమ్మ, కమిటీ అధ్యక్షులు నరసింగం, ఉపాధ్యక్షులు డికొండ రాజలింగు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నాతరి స్వామి,సంయుక్త కార్యదర్శి నెల్లిరమేష్,కార్యదర్శులు నూనె ప్రభాకర్, కటకం సతీష్, సాంబశివరావు, కౌన్సిలర్లు డీకొండ పద్మ, నిచ్చకోల వంశీ, చింతల వసంత, నాయకులు కంకటి శ్రీనివాస్, గెల్లి రాజలింగు, నెల్లి సమ్మయ్య, సుద్దాల శ్రీనివాస్, సమ్మిరెడ్డి, యనగందుల సుధాకర్, తిరుపతి, సుద్దాల రాజేష్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 11 :** ఎల్ ఆర్ ఎస్, దరఖాస్తులు, రుసుముల చెల్లింపులపై రాయితీ, దరఖాస్తుల పరిష్కారం కోసం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం తెలిపారు. ప్రభుత్వం జూలై 31వ తేదీ వరకు ఎన్ ఆర్ ఎస్ రుసుములు, చార్జీల చెల్లింపు పై 25% రాయితీ అవకాశాన్ని కల్పించిందని చెప్పారు . ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించినందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుల పరిష్కారం పై ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ఉదయం 10:00 నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. దరఖాస్తుదారులు 08736-250501 ఫోన్ నెంబర్ లో సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు.

## హిందూ ఏక్త యాత్రను విజయవంతం చేయాలీ

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**




**చురకలు విలేఖరి వీణవంక మే 11 :** హిందూ సమాజఐక్యత, సంస్కృతి పరిరక్షణ,ధార్మిక చైతన్యం కోసం నిర్వహిస్తున్న కరీంనగర్ హిందూ ఏక్త యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ సమాజం ఏకతాటిపైకి వచ్చి ధర్మ రక్షణ కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.యువతలో దేశభక్తి, సంస్కృతి పట్ల గౌరవం పెంపొందించేందుకు ఇటువంటి యాత్రలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.మంగళవారం కరీంనగర్‌లో నిర్వహించనున్న హిందూ ఏక్త యాత్రలో వీణవంక మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్త లు,హిందూ బంధువులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనికోరారు. మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, ముత్యల రవీందర్, మండలం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షులు పర్లపెల్లి స్వామి మండల కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ఎల్లా గౌడ్,మోర్చా అధ్యక్షు లు హరికృష్ణ అప్పని కొమురయ్య కొలగూరి రమేష్, దామోదర్,బూత్ అధ్యక్షులు దేవాలు రెడ్డి, రమణారెడ్డి,కొండల్ రెడ్డిలు పాల్గొన్నారు.

# మిల్లులకు ధాన్యాన్ని వెంటవెంటనే తరలించాలి

**-సెంటర్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి**
**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, మే 11 :** ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని లోడింగ్ అన్లోడింగ్ వేగవంతం చేయాలని రైతులకు సెంటర్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. సోమవారం మెట్ పల్లి మండలంలోని ఆత్మకూర్, ఆత్మనగర్ ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రని సంబంధిత అధికారులతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సెంటర్లలో రైతులతో కలిసి మాట్లాడుతూ ధాన్యం కొనుగులు పై ఆరా తీశారు.అకాల వర్షాల కారణంగా రైతులకు ఇబ్బందు లు కలగకుండా కొనుగోలు మరియు లోడింగ్, అన్ లోడింగ్ విధానం వేగవంతం చేయాలనీ మిల్లులకు ధాన్యం తరలించడానికి లారీల కొరత ఉందని తెలుపగా ట్రాక్టర్ల సహాయంతో తరలించేలా చూడాలని రైతులతో మాట్లాడారు. అనంతరం సంబధిత అధికారులు సమన్వయం చేసుకొని మిల్లులకు ధాన్యం తరలింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అకాల వర్షాల కారణంగా రైతులకు ఇబ్బంది లేకుండా మ్యాచర్ వచ్చినా ధాన్యన్ని వెంటవెంటనే తూకం వేసి మిల్లులకు తరలించే విధంగా అధికారులు సెంటర్ల నిర్వాహకులకు తెలుపలని అన్నారు. ఇందులో తహసీల్దార్ నీతా,ఏపిఎం అశోక్,ఆర్ఐ ఉమేష్,కమిటీ సభ్యులు,వీఓఏ లు రైతులు ఉన్నారు.

## డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్ పోస్టులను
# మల్టీ జోనల్ క్యాడర్‌గా వర్గీకరించండి

**-మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి**



**చురకలు విలేఖరి,కరీంనగర్, మే, 11 :** తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలో కొనసాగుతున్న కేడర్ అసమానతలు,పదోన్నతుల్లో ఏర్పడు తున్న వ్యత్యాసాలను తొలగించాలని కోరుతూ తెలంగాణ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ ఎంప్లాయీస్ అసోసి యేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర పన్నుల ప్రధాన కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం రఘునందన్ రావులకు కూడా వినతిపత్రాల ప్రతులను అందజేశారు. జూనియర్ అసిస్టెంట్ పోస్టులను కంటిగ్యూయస్ జిల్లా కేడర్‌గా, అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ / డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్ పోస్టుల ను మల్టీ-జోనల్ కేడర్‌గా పునర్వ్య వస్థీకరించాలని కోరారు.ప్రస్తుతం ఏసి టిఓ,డిసిటిఓ పోస్టులు జోనల్ కేడర్ కింద కొనసాగుతున్నప్పటికీ,ఈ పోస్టులకు ఇటీవల గెజిటెడ్ హోదా కల్పించిన నేపథ్యంలో ఉన్నత కేడర్లతో సమానంగా మల్టీ-జోనల్ వ్యవస్థలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే డి సి టి ఓ,ఎస్‌టిఓ,సిటిఓ,అసిస్టెంట్ కమిషనర్ పోస్టులు మల్టీ-జోనల్ కేడర్ కింద కొనసాగుతుండగా, వాటికి ఫీడర్ కేడర్ అయిన ఏసిటిఓ,డిసిటిఓ పోస్టులు మాత్రం జోనల్ కేడర్‌లో కొనసాగడం వల్ల పరిపాలనా అసమతుల్యత ఏర్పడుతోందని వివరించారు.ఏ సి టి ఓ /డి ఎస్ టి ఓ పోస్టులు గ్రూప్-II కేడర్‌కు చెందినవని, వీటికి గ్రూప్-II నోటిఫికేషన్ ద్వారానే నియామకాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇదే తరహా పోస్టులను ఇప్పటికే ఎక్సైజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, సహకార శాఖ, బీసీ సంక్షేమం, గిరిజన సంక్షేమం, పంచాయతీరాజ్, రవాణా శాఖల్లో మల్టీ-జోనల్ కేడర్‌గా వర్గీకరించిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రస్తుత జోనల్ విధానం కారణంగా పట్టణ ప్రాంతాల్లో ఖాళీలు అధికంగా ఉండటంతో అక్కడి ఉద్యోగులు వేగంగా పదోన్నతులు పొందుతుండగా, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న 2014-2016 బ్యాచ్ ఉద్యోగులు సీనియారిటీ ఉన్నప్పటికీ ఇంకా పదోన్నతుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.2020-21లో గ్రూప్-IIల ద్వారా నియమితులైన పట్టణ ప్రాంతాల జూనియర్ అసిస్టెంట్లు ఇప్పటికే సీనియర్ అసిస్టెంట్ కేడర్‌కు పదోన్నతులు పొందగా, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న పాత బ్యాచ్ ఉద్యోగులు మాత్రం ఇంకా అదే స్థాయిలో కొనసాగుతున్నారని తెలిపారు. ఈ అసమానత ఉద్యోగుల కెరీర్ పురోగతిపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు.అలాగే జిల్లాల మధ్య కార్యాలయాల అసమాన పంపిణీ కారణంగా జూనియర్ అసిస్టెంట్ పోస్టులను జిల్లా కేడర్ కింద కొనసాగించడం వల్ల పదోన్నతి అవకాశాలు పరిమితమవుతున్నాయని పేర్కొన్నారు. స్థానిక పరిపాలనా సామర్థ్యాన్ని పెంచేందుకు జూనియర్ అసిస్టెంట్ పోస్టులను కంటిగ్యూయస్ జిల్లా కేడర్‌గా పరిగణించాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా సమానమైన కేడర్ నిర్మాణం, సమతుల్య పదోన్నతి అవకాశాలు, పరిపాలనా సౌలభ్యం, మానవ వనరుల సమర్థ వినియోగం కోసం ఏ సి టి ఓ /డి ఎస్ టి ఓ పోస్టులను మల్టీ-జోనల్ కేడర్‌గా మార్చాలని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

# నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 11 :** నకిలీ విత్తనాల విక్రయాలను కట్టడి చేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నకిలీ విత్తనాల నియం త్రణ, ఫార్మర్ రిజిస్ట్రీ,పచ్చిరొట్ట ఎరువుల వినియోగం,నానో యూరియా వినియోగంపై అవగాహన తదితర అంశాలపై వ్యవసాయ, పోలీస్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ విత్తనాల నియం త్రణ కోసం మండల, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన బృందాలు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులు, జిల్లా స్థాయిలో పోలీస్, వ్యవసాయ శాఖలతో పాటు విత్తన కంపెనీల ప్రతినిధులు కలిసి సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జిల్లా స్థాయిలో నిరంతర మానిటరింగ్ నిర్వహించాలని స్పష్టం చేశారు.నకిలీ విత్తనాల విక్రయాలు జరిగితే సంబంధిత డీలర్ల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ పచ్చి రొట్ట ఎరువుల వినియోగాన్ని పెంచాలని, నానో యూరియా విని యోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ఫార్మర్ రిజిస్ట్రీ పురోగతిపై క్లస్టర్ వారీగా సమీక్షించిన కలెక్టర్ గోరి కొత్తపల్లి క్లస్టర్‌లో 82శాతం నమోదుకావడం పట్ల ఏఈఓను అభినందించారు. జిల్లాలో ఇప్పటివరకు 67శాతం ఫార్మర్ రిజిస్ట్రీ జరిగిందని పేర్కొంటూ, ప్రతి రోజూ పురోగతి నివేదికను సమర్పిం చాలని అధికారులను ఆదేశించారు. వానాకాలం సాగుసమయానికి రైతులకు అవసరమైన విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, విత్తనాల నాణ్యతలో ఎలాంటి రాజీ పడొద్దని స్పష్టం చేశారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేసి అక్రమ నిల్వలు,రవాణా,విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, ఎస్పీ నరేష్ కుమార్, మహదేవపూర్ ఏడీఏ శ్రీపాల్, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, క్లస్టర్ ఏఈఓలు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, మే 11 :** మెట్‌పల్లి ఆర్డీవో కార్యాల యంలో సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లాకలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ప్రజల నుండి అందుతున్న వినతులు, ఫిర్యాదుల స్వీకరణ విధానాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో గత వారం నుండి డివిజన స్థాయిలో ప్రజా వాణి కార్యక్రమాలు ప్రారంభించిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సానుభూతితో విని, శాఖల వారీగా సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు న్యాయం చేకూరేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో నరసింహరావు,తహసీల్దార్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్

**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 11 :** హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి ట్రామా కేర్ సెంటర్ మంజూరయిందని స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ వెల్లడించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులతో పాటు ఇతరత్రా కేసుల్లో గాయపడిన వారికి ట్రామా కేర్ సెంటర్ ఎంతగానో ఉపయోగపడు తుందని తెలిపారు. ఇటీవల రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహకు ట్రామా కేర్ సెంటర్ మంజూరుకు వినతిపత్రం సమర్పించగా ఆయన సానుకూలంగా స్పందించారని, ఇప్పటికే ఈ విషయమై ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయని త్వరలోనే ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటవుతుందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ట్రామా కేర్ సెంటర్ మంజూరు చేసిన ఆరోగ్య మంత్రి దామోదర రాజనరసింహకు ప్రణవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



**చురకలు ప్రతినిధి కరీంనగర్, మే 11 :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ ఈనాడు రిపోర్టర్ ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందిన విషయం విదితమే ఈ రోజు వారి స్వగ్రామం పోరండ్ల లో జరిగిన 11 వ రోజు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్ హాజరై యూనియన్ తరపున 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.వారి కుటుంబానికి ప్రభుత్వం తరపున తెలంగాణ మీడియా అకాడమీ నుండి 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం తో పాటు నెలకు రూ 3 వేల చొప్పున 5 సంవత్సరాలు పెన్షన్ 10 వ తరగతి లోపు పిల్లలు ఉంటే వారికి నెలకు వెయ్యి చొప్పున 10 వ తరగతి పూర్తి అయ్యే వరకు అందజేయడం జరుగుతుంది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రమాద బీమా 5 లక్షల రూపాయలు ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. రావలసిన అన్ని సంక్షేమ పథకాలు అందేవిధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే ఐజేయు)వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, ఊరడి రవీందర్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు సిరిసిల్ల అనిల్ తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాకేష్ తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఈనాడు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం


**-మోడల్ స్కూల్లో సమ్మర్ క్యాంప్ శిబిరం ప్రారంభించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 11 :** రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు కేటాయిస్తున్నట్లు రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోని సౌఖర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి ప్రభుత్వ మోడల్ స్కూల్లో సోమవారం వివిధ నైపుణ్య శిక్షణ సమ్మర్ క్యాంప్ ను మంత్రి అడ్లూరి ప్రారంభించారు. ఈనెల 11నుండి 25 వరకు 6వ తరగతి నుండి 9 వ తరగతి విద్యార్థులు 100 మందికి తల్లిదండ్రుల అంగీకార పత్రంతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి సృజనాత్మకత, లైవ్ స్కిల్స్, ఇండోర్ గేమ్స్,స్టోరీ టెల్లింగ్, కుట్లుఅల్లికలు, భారతీయ బాష ఉత్సవాలు,క్విజ్ పోటీలు, స్థానిక సాంప్రదాయ ఆతలపోటీలు, కంప్యూటర్ విద్య లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు, ప్రతిరోజు ఉదయం 8 గంటలనుండి 12గంటల వరకు శిబిరం నిర్వహించను న్నట్లు తెలిపారు. తెలంగాణ విద్యార్థుల కు గొప్ప స్థాయిలో విద్యను అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెలుతున్నట్లు తెలిపారు. పేద విద్యార్థుల కు కార్పొరేట్ స్థాయివిద్యను అందించాలనే లక్ష్యంతో ప్రతి నియోజక వర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. కుమ్మరి పల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు జగి త్యాల జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచి నందుకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుల నుమంత్రి అభినందించారు. మోడల్ స్కూల్ కిచెన్ షెడ్ నిర్మాణం కొరకు ఇప్పటికే 10లక్షలు కేటాయిం చామని మోడల్ స్కూల్ విద్యార్థులకు కావల్సిన గ్రౌండ్ కోసం భూమి చదును చేయిస్తా మన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ మాట్లాడుతూ విద్యార్థులు సమ్మర్ క్యాంప్‌లో అన్ని రంగాల్లో విద్యార్థులు శిక్షణపొంది రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ ,సిబ్బంది,నాయకులు, పాల్గొన్నారు.

# కొత్త మునిసిపల్ కమిషనర్ వచ్చేసారు

**-బాధ్యతలు స్వీకరించిన బి కిషన్**
**-రిలీవ్ అయిన పాత కమిషనర్ ముసాబ్ అహ్మద్ సయ్యద్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 11 :** హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ గా బి కిషన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సెక్రటేరియట్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్గా పనిచేస్తున్న కిషన్కు ఇక్కడ పోస్టింగ్ ఇస్తూ పది రోజుల క్రితమే ఉత్తర్వులు జారి అయ్యాయి. కానీ కొన్ని కారణాలవల్ల ఆయన ఇప్పటివరకు రిపోర్ట్ చేయనట్టు తెలుస్తోంది. తాజాగా సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించడంతో సస్పెన్స్కు తెరపడింది. జనవరి నుండి ఇక్కడ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న ముసాబ్ అహ్మద్ సయ్యద్ సోమవారమే రిలీవ్ అయ్యారు. ఆయన కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో రిపోర్టు చేయనున్నట్లు తెలుస్తోంది. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన బి కిషన్కు మున్సిపల్ చైర్ పర్సన్ ఆర్ సుహాసిని, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని, మునిసిపల్ పాలకవర్గం, ప్రజలు, ప్రజా ప్రతినిధులు తనకు సహకరించాలని కొత్త మున్సిపల్ కమిషనర్ బి కిషన్ విజ్ఞప్తి చేశారు.

# కేంద్ర మంత్రి కుమారుడు చట్టానికి అతీతుడా?

**-భగీరథ్‌ను ఎందుకు అరెస్టు చేయలేదు?**
**-హుజురాబాద్‌లో బిఆర్ ఎస్ నాయకుల ప్రెస్ మీట్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 11 :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారునిపై కేసు నమోదు తీవ్రమైన ఆరోపణలు వచ్చినప్పటికీ ప్రభుత్వం సకాలంలో స్పందించకపోవడం దారుణమని బి ఆర్ ఎస్ నాయకులు మండిపడ్డారు. సోమవారం హుజురాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ తో పాటు పలువురు మాట్లాడారు. బండి సంజయ్ కుమారుడు మైనర్ బాలికను వేధించినట్టు, పలుసార్లు మత్తు పదార్థాలు ఇచ్చి అత్యాచారం చేసినట్టు తీవ్రమైన ఆరోపణలు రావడం దారుణ మని,సభ్య సమాజం తలదించుకునేలా ఈ నేరం ఉందన్నారు. ఈ కేసు విచారణ విషయంలో ఎన్నో అనుమానాలు ఉన్నాయని,మొదట స్టేషన్‌లో కేసు నమోదు చేయకుండా ఆలస్యం చేశారని ,బాధితురాలి పిటిషన్ను పక్కనపెట్టి.. కేంద్ర మంత్రి కుమారుడు ఇచ్చిన పిటిషన్‌పై మొదట కేసు నమోద యిందని, అలాగే హనీ ట్రాప్ పేరిట మైనర్ బాలికను బాదనామ్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర మంత్రిగా బండి సంజయ్ ఈ కేసును తీవ్రంగా ప్రభావితం చేస్తున్నారని వారు ఆరోపించారు. కేసును తొక్కి పెట్టడంలో ఆయన పాత్ర ఉందని వెంటనే ఆయనను మంత్రివర్గ నుంచి డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. బండికి ఏమాత్రం చట్టం మీద విశ్వాసం ఉన్న వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని సూచించారు. ఈ కేసులో ప్రధాన ముద్దాయి అయిన తన కుమారుడిని కేంద్ర హోం మంత్రి హోదాలో ఉన్న బండి వెనకేసుకుని రావడం ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలోనే కాక దేశంలోనే సంచలనంగా మారిన ఈ కేసులో ఆయన మంత్రి పదవి ప్రభావం చూపుతోందని దీన్ని గమనించాలని వారన్నారు. రాష్ట్రంలో ప్రధానమంత్రి పర్యటన ఉన్నందున కేసును పక్కన పెట్టామని సాక్షాత్తు డిజిపి ప్రకటించడం విస్మయానికి గురిచేస్తుందని వారన్నారు. ప్రధాని పర్యటన ఉందని కేసు ను తొక్కిపెట్టి ఉంచడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. విచారణ ఆలస్యమైతే సాక్షాధారాలు మాయం చేస్తారన్న ఇంగిత జ్ఞానం ఇటు ప్రభుత్వానికి అటు పోలీసు అధికారులకు లేకపోవడం దారుణం అన్నారు. తెల్లవారి లేస్తే నీతి వాక్యాలు వల్లించే బండి నిజస్వరూపం ఈ కేసుతో బయట పడిందని ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రి పదవిని ఆయన దుర్వినియోగం చేస్తున్నారని,మొన్నటికి మొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై దాడి చేయించారని, గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయం పై కూడా దాడి చేయించారని తనను విమర్శించే వారిని లేకుండా చేయాలని ఉద్దేశం ఆయనలో కనిపిస్తోందని,ఆయన ఎన్నైనా మాటలు మాట్లాడవచ్చు కానీ.. ఎదుటివారు మాట్లాడవద్దు అని అనుకోవడం మూర్ఖత్వమని మండిపడ్డారు. బాధిత బాలిక కుటుంబానికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని వారు స్పష్టం చేశారు. వెంటనే నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్కు పంపించాలని వారు డిమాండ్ చేశారు. పకడ్బందీ సెక్షన్లు ఈ కేసుకు జత చేయాలని బి ఆర్ ఎస్ నేతలు విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, కౌన్సిలర్ వర్ధినేని రవీందర్రావు,సర్పంచ్ కట్కూరి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు ఇరుమల్ల సురేందర్ రెడ్డి,దాసరి రమణారెడ్డి, తాళ్ల పల్లి శ్రీనివాస్,ముక్క రమేష్, కొలిపాక సమ్మయ్య,తులసి లక్ష్మణమూర్తి, పంజాల శ్రీధర్,దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి




**-హమాలీల కోరత లేకుండా చర్యలు తీసుకోవాలి**
**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 11 :** ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జగిత్యాల బుగ్గారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా బుగ్గారం, గోపులాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీల కొరత లేకుండా కాంటాలు పూర్తయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, హమాలీల సమస్య ఉంటే అదనంగా డబ్బులు చెల్లించి కొనుగోలు పూర్తి అయ్యేవిధంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు నిత్యం ధాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శించి సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి కొనుగోలు వేగవంతం అయ్యే విధంగా చూడాలని మంత్రి సూచించారు. బుగ్గారం మండల కేంద్రంలో అదనపు ధాన్యం కొనుగోలు సెంటర్ ఏర్పాటు చేయాలని స్థానిక రైతులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా ఎందుకు అనుగుణంగా ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గోపులాపూర్ గ్రామంలో రైతులు యూరియా స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని కోరగా సంబంధిత అధికారులతో మాట్లాడి ఖరీఫ్ సీజన్ వరకు గోపులాపూర్ రైతులకు యూరియా పాయింట్ అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్, తహసీల్దార్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రజావాణి'కి 185 దరఖాస్తులు

**-అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఏప్రిల్ 11 :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 129 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పిం చారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరిం చాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజన్లో పరిధిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. కరీంనగర్ రెవెన్యూ డివిజన్ కు 40 దరఖాస్తులు, హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ కు 16 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్, రెవిన్యూ డివిజన్లలో వచ్చిన మొత్తం 185 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆర్డీఓ మహేశ్వర్,జెడ్పి సీఈవో శ్రీనివాస్,డిఆర్‌డిఓ శ్రీధర్,ఏవో సుధాకర్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.